నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
02.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna
Every Wednesday Free Supplement
3 జూలై 2024
పేజీలు 8

**కపిల్ సిబల్**

సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి మే 16న జరిగిన ఎన్నికల్లో సీనియర్ అడ్వకేట్ కపిల్ సిబల్ విజయం సాధించారు. ఆయనకు 1066 ఓట్లు లభించాయి. ప్రత్యర్థి సీనియర్ అడ్వకేట్ ప్రదీప్ రాయ్‌కు 689 ఓట్లు వచ్చాయి. ప్రస్తుత అధ్యక్షుడు సీనియర్ అడ్వకేట్ డా. ఆదిశ్ అగర్వాల్‌కు 296 ఓట్లు లభించాయి. ఈ ఏడాది ఈ పదవి కోసం మొత్తం ఆరుగురు అభ్యర్థులు పోటీ పడ్డారు. ఈ పదవిని కపిల్ సిబల్ చేపట్టడం ఇది నాలుగోసారి.

# హరిత చిన్న పరిశ్రమల పార్కును ఎక్కడ ఏర్పాటు చేశారు?

గ్రూప్స్ ప్రత్యేకం
ఎకానమీ



**1. కిందివాటిని ప్రారంభించిన సంవత్సరాల ఆధారంగా వరుస క్రమంలో అమర్చండి?**
ఎ. నీతి ఆయోగ్
బి. ప్రణాళిక సంఘం సి. సీఎస్‌వో
డి. జాతీయాభివృద్ధి మండలి
1) ఎ, బి, సి, డి 2) బి, సి, డి, ఎ
3) బి, డి, సి, ఎ 4) బి, ఎ, సి, డి

**2. కింది వాటిలో సరైనవి గుర్తించండి?**
ఎ. ప్రపంచంలో ప్రణాళికలను ప్రారంభించిన మొదటి దేశం- యూఎస్ఎస్ఆర్
బి. సూచనాత్మక ప్రణాళికలను అమలు చేసిన మొదటి దేశం ఫ్రాన్స్
సి. నిరంతర ప్రణాళికను జనతా ప్రభుత్వం ప్రవేశ పెట్టింది
డి. నీతి ఆయోగ్ చైనాలోని నేషనల్ డెవలప్‌మెంట్ అండ్ రిఫామ్ కమిషన్ ఆధారంగా ఏర్పాటు చేశారు
1) ఎ, బి, సి 2) బి, సి, డి
3) ఎ, డి 4) అన్నీ సరైనవే

**3. 15వ ఆర్థిక సంఘంలో క్షితిజ సమాంతర పంపిణీ (Horizontal Development) కోసం కేటాయించిన ప్రమాణాలు, భారాలను జతపర్చండి?**

| ప్రమాణం | భారం |
|---|---|
| ఎ. భౌగోళిక ప్రాంతం | 1. 15 శాతం |
| బి. అడవులు, జీవావరణం | 2. 10 శాతం |
| సి. ఆదాయ వ్యత్యాసం | 3. 45 శాతం |
| | 4. 12.5 శాతం |

1) ఎ-1, బి-2, సి-3
2) ఎ-1, బి-3, సి-2
3) ఎ-1, బి-4, సి-3
4) ఎ-4, బి-2, సి-3

**4. 15వ ఆర్థిక సంఘం రాష్ట్రాలకు ఇచ్చిన నిధుల వాటాలను ఆధారంగా చేసుకొని కింది రాష్ట్రాలను ఆరోహణ క్రమంలో అమర్చండి?**
ఎ. గోవా బి. సిక్కిం
సి. ఉత్తరప్రదేశ్ డి. బీహార్
ఇ. నాగాలాండ్
1) ఎ, బి, ఇ, సి, డి
2) ఎ, బి, సి, డి, ఇ
3) ఎ, బి, ఇ, డి, సి
4) బి, ఎ, ఇ, డి, సి

**5. కింది వాటిలో సరైన అంశాలను గుర్తించండి?**
ఎ. వ్యవసాయ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టిన తొలి రాష్ట్రం- కర్ణాటక
బి. మన బడ్జెట్‌లో రుణాలు ఇవ్వడం అనే అంశం రెవెన్యూ వ్యయానికి సంబంధించినవి
సి. మన బడ్జెట్‌లో పెట్టుబడుల ఉపసంహరణ అనే అంశం మూలధన రాబడికి సంబంధించినది
డి. 2016లో ఎఫ్‌ఆర్‌బీఎం యాక్ట్ (విత్త బాధ్యత, బడ్జెట్ నిర్వహణ చట్టం) పనితీరుపై సమీక్ష చేసింది- వైవీ రెడ్డి
1) ఎ, బి, సి, డి 2) బి, సి, డి
3) బి, సి 4) ఎ, సి

**6. 'సుగమ్య భారత్ అభియాన్' పథకంలో సరైనవి గుర్తించండి?**
ఎ. ఈ పథకాన్ని ప్రధాన మంత్రి 2015, డిసెంబర్ 3న ప్రారంభించారు
బి. ఈ పథకం ప్రధాన ఉద్దేశం రోడ్డు భద్రతా కార్యక్రమం
సి. ఈ పథకం ప్రధాన ఉద్దేశం వికలాంగుల సంక్షేమ పథకం
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) పైవన్నీ సరైనవే

**7. పేదరిక నిర్మూలనకు సంబంధించి కింది అంశాల్లో సరైనవి గుర్తించండి?**
ఎ. 5వ ప్రణాళికను పేదరిక నిర్మూలన ప్రణాళిక అంటారు
బి. 20 సూత్రాల పథకాన్ని 6వ ప్రణాళికలో ప్రవేశ పెట్టారు
సి. సాపేక్ష పేదరికాన్ని లెక్కించే పద్ధతి తలల లెక్కింపు పద్ధతి
1) ఎ 2) బి, సి
3) ఎ, బి, సి 4) ఎ, సి

**8. అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినం?**
1) అక్టోబర్ 17 2) నవంబర్ 17
3) జనవరి 17 4) ఫిబ్రవరి 17

**9. భారతదేశంలో ప్రచ్ఛన్న నిరుద్యోగిత కింది దేనితో సంబంధం కలిగి ఉంది?**
ఎ. వ్యవసాయ రంగం
బి. పారిశ్రామిక రంగం
సి. గ్రామీణ ప్రాంతాలు
డి. పట్టణ ప్రాంతాలు
1) ఎ, బి 2) సి, డి
3) ఎ, సి 4) బి, డి

**10. కింది వాటిని జతపర్చండి.**

| పథకం | ప్రారంభించిన సంవత్సరం |
|---|---|
| ఎ. ఈ-నామ్ | 1. 2016 |
| బి. ఎఫ్‌సీఐ | 2. 1965 |
| సి. నాబార్డ్ | 3. 1982 |
| డి. నాఫెడ్ | 4. 1958 |
| ఇ. అగ్‌మార్క్ | 5. 1937 |

1) ఎ-1, బి-2, సి-3, డి-5, ఇ-4
2) ఎ-1, బి-2, సి-3, డి-4, ఇ-5
3) ఎ-1, బి-3, సి-2, డి-4, ఇ-5
4) ఎ-1, బి-4, సి-3, డి-2, ఇ-5

**11. భారత ప్రభుత్వం ప్రారంభించిన శ్రేష్ట (SHRESHTA) పథకానికి సంబంధించి కింది ప్రకటనల్లో సరైనది?**
ఎ. ఇది లక్ష్య ప్రాంతాల్లో ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థులకు రెసిడెన్షియల్ విద్య కోసం
బి. ఈ పథకాన్ని 2022, జూన్‌లో కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ప్రారంభించింది
సి. షెడ్యూల్డ్ కులాల సంఘంలోని అట్టడుగు ఆదాయ వర్గానికి చెందిన విద్యార్థులు, శ్రేష్ట జాతీయ ప్రవేశ పరీక్ష (ఎన్ఈటీఎస్) ద్వారా ఈ పథక ప్రయోజనాలను పొందవచ్చు
1) ఎ, సి 2) బి, సి
3) సి 4) ఎ, బి, సి

**12. కింది వాటిని జతపర్చండి.**

| కమిటీ | అధ్యక్షుడు |
|---|---|
| ఎ. వ్యవసాయ కమతాలపై అధ్యయనం చేసినది | 1. ఎస్ఎస్ తారాపోర్ |
| బి. కేంద్ర ప్రాయోజిత పథకాలు | 2. బీకే చతుర్వేది |
| సి. సమాజ అభివృద్ధి పథకం | 3. కేఎన్ రాజ్ |
| డి. మూలధన ఖాతా | 4. వీటీ కృష్ణమాచారి |

1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-3, బి-1, సి-2, డి-4
3) ఎ-3, బి-2, సి-1, డి-4
4) ఎ-3, బి-2, సి-4, డి-1

**13. కింది వాటిలో సరైనవి గుర్తించండి.**
ఎ. బ్రెట్టన్ ఉడ్స్ కవలలు అంటే- ఐఎంఎఫ్, ఐబీఆర్‌డీ
బి. స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ అనేది ఐఎంఎఫ్‌కు సంబంధించింది
సి. డబ్ల్యూటీవో ప్రధాన కార్యాలయం- జెనీవా
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, బి, సి 4) ఎ, సి

**14. హైదరాబాద్ కౌలు వ్యవసాయ భూముల చట్టం (1950)లో లేని ఏ సెక్షన్ ఆధారంగా కౌలుదారులకు యాజమాన్య హక్కులు కల్పించారు?**
1) 38 ఇ 2) 38 ఎఫ్
3) 37 ఇ 4) 37 ఎఫ్

**15. శాంపిల్ రిజిస్ట్రేషన్ సిస్టం బులెటిన్-2022 ఆధారంగా ఆరోగ్య సూచికల్లో సరైన అంశాలను గుర్తించండి.**
ఎ. జనన రేటు ప్రతి 1000 జనాభాకు తెలంగాణలో 16.4, భారతదేశంలో 19.5గా నమోదయ్యింది
బి. మరణాల రేటు ప్రతి 1000 జనాభాకు తెలంగాణలో 6, భారతదేశంలో 6గా నమోదయ్యింది
సి. ప్రసూతి మరణాల రేటు తెలంగాణలో 56, భారతదేశంలో 103గా నమోదయ్యింది
1) ఎ, సి 2) బి, సి
3) ఎ, బి, సి 4) ఏదీకాదు

**16. తెలంగాణ రాష్ట్రంలో మొదటి దశలో ఏర్పాటు చేసే పారిశ్రామిక కారిడార్లను గుర్తించండి.**
ఎ. హైదరాబాద్-వరంగల్
బి. హైదరాబాద్-నాగపూర్
సి. హైదరాబాద్-ఖమ్మం
డి. హైదరాబాద్-నల్లగొండ
ఇ. హైదరాబాద్-బెంగళూరు
1) ఎ, సి, డి 2) బి, సి, డి
3) డి, ఇ 4) ఎ, బి, ఇ

**17. కింది వాటిని జతపర్చండి.**

| పరిశ్రమలు | కలిగి ఉన్న ప్రాంతాలు |
|---|---|
| ఎ. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ | 1. శాయంపేట- చింతపల్లి (వరంగల్) |
| బి. ఎన్ఐఎంజెడ్ (నిమ్జ్) | 2. జహీరాబాద్ (సంగారెడ్డి) |
| సి. వైద్య పరికరాల ఉత్పత్తి పార్క్ | 3. సుల్తాన్‌పూర్ (సంగారెడ్డి) |
| డి. హరిత చిన్న పరిశ్రమల పార్క్ | 4. దండుమల్కాపూర్ (యాదాద్రి భువనగిరి) |

1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-1, బి-2, సి-4, డి-3
3) ఎ-1, బి-3, సి-2, డి-4
4) ఎ-2, బి-1, సి-3, డి-4

**18. 1956 పారిశ్రామిక తీర్మానంలో సరైన అంశాలను గుర్తించండి.**
ఎ. ఈ తీర్మానాన్ని భారత ఆర్థిక రాజ్యాంగ తీర్మానం అంటారు
బి. ఈ తీర్మానంలో పరిశ్రమలను మూడు జాబితాలుగా వర్గీకరించారు
సి. ఈ తీర్మానాన్ని రెండో ప్రణాళికకు అనుకూలంగా చేశారు
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి

**19. కింది వాటిని జతపర్చండి.**
ఎ. వీ హబ్ 1. 2015
బి. టీ హబ్ 2. 2018
సి. టీ వర్క్స్ 3. 2023
డి. టీ వ్యాలెట్ 4. 2017
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-2, బి-1, సి-3, డి-4
3) ఎ-1, బి-2, సి-3, డి-4
4) ఎ-1, బి-3, సి-2, డి-4

**20. 2023 ఆర్థిక సర్వే ప్రకారం అన్ని రకాల విద్యుత్ కనెక్షన్ల పరంగా తక్కువ శాతంగా ఉన్న జిల్లా ఏది?**
1) జగిత్యాల 2) మంచిర్యాల
3) సంగారెడ్డి 4) వికారాబాద్

**21. కింది వాటిలో సరైన అంశాలను గుర్తించండి.**
ఎ. తెలంగాణ 2022-23లో జాతీయ రహదారుల రోడ్ల పొడవు- 4,983 కి.మీ.
బి. తెలంగాణలో 2022-23లో ఆర్ అండ్ బీ శాఖ రోడ్ల పొడవు- 28,278 కి.మీ.
సి. తెలంగాణలో 2022-23లో పంచాయతీ రాజ్ శాఖ రోడ్ల పొడవు- 68,200 కి.మీ.
డి. తెలంగాణలో జీహెచ్ఎంసీ రోడ్ల పొడవు- 9,013 కి.మీ.
1) ఎ, సి 2) బి, సి
3) ఎ, బి, సి, డి 4) బి, సి, డి

**22. కింది వాటిని జతపర్చండి.**

| విద్యుత్ ఉత్పత్తి కేంద్రం | సామర్థ్యం |
|---|---|
| ఎ. జూరాల ప్రాజెక్ట్ | 1. 234 మెగావాట్స్ |
| బి. పోచంపాడు | 2. 90 మెగావాట్స్ |
| సి. పులిచింతల | 3. 36 మెగావాట్స్ |
| డి. పాలేరు | 4. 2 మెగావాట్స్ |

1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-2, బి-1, సి-3, డి-4
3) ఎ-1, బి-3, సి-2, డి-4
4) ఎ-1, బి-4, సి-3, డి-2

**23. కింది వాటిలో సరైనవి గుర్తించండి.**
ఎ. హైదరాబాద్ మెట్రో రైలు రూటు పొడవు- 69 కి.మీ.
బి. 2022-23లో టీఎస్ఆర్‌టీసీలో ఉన్న బస్ డిపోల సంఖ్య- 96
సి. రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని 2008లో ప్రారంభించారు
డి. హైదరాబాద్ మెట్రో రైలును 2017లో కేసీఆర్ ప్రారంభించారు
1) ఎ, బి, సి 2) బి, సి, డి
3) సి, డి 4) ఎ, బి, డి

**24. మహిళా శక్తి కేంద్రాల గురించి కింది వ్యాఖ్యల్లో సరైన వాటిని గుర్తించండి?**
ఎ. ఇది కేంద్ర ప్రాయోజిత పథకం
బి. కేంద్రం-రాష్ట్రాల వాటాలు 50:50 నిష్పత్తిలో ఉన్నాయి
సి. ఈ పథకాన్ని 2017, నవంబర్‌లో ప్రవేశ పెట్టారు
1) ఎ, బి, సి 2) ఎ, బి
3) బి 4) ఎ, సి

**25. 2004లో కింది వస్తువుల ఎగుమతిని ప్రోత్సహించేందుకు రూపొందించిన 'విశేష కృషి ఉపజ్ యోజన'లోని వస్తువుల పేర్లు?**
1) పండ్లు, కూరగాయలు
2) చేతి వస్తువులు 3) పాలు, పెరుగు
4) సముద్ర ఆహార పదార్థాలు

**26. కింది వాటిలో సరైన వాటిని గుర్తించండి.**
ఎ. పంటలు వేసిన స్థూల విస్తీర్ణాన్ని పంటలు వేసిన నికర విస్తీర్ణంతో భాగించగా వచ్చేది- పంటల సాంద్రత
బి. ఒక హెక్టారు పొలంలో ఎన్ని కిలో గ్రాముల ధాన్యం పండించే దాన్ని తెలియజేసేది- పంటల ఉత్పాదకత
సి. ఆపరేషన్ ఫ్లడ్‌కు డా. వర్గీస్ కురియన్ పితామహుడు
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి

**27. కింది వివరణలను చదవండి.**
ఎ. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న మహిళలకు స్వయం ఉపాధిని కల్పించడానికి డ్వాక్రా పథకం ఉద్దేశించింది
బి. జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని 1980లో ప్రవేశ పెట్టారు
సి. ఉద్యోగితా స్థితిని లెక్కించడానికి సాధారణ స్థితి, వారపరమైన స్థితి, రోజువారీ స్థితి అనే మూడు భావనలను సంస్థ వాడింది
డి. గ్రామీణ ప్రాంతాల్లో వేతన ఉపాధిని కల్పించడానికి ప్రధాన మంత్రి రోజ్‌గార్ యోజన ఉద్దేశించింది
1) ఎ, బి, సి 2) బి, సి, డి
3) ఎ, సి, డి 4) ఎ, బి, డి

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-2, | 2-4, | 3-1, | 4-3, |
| 5-4, | 6-3, | 7-1, | 8-1, |
| 9-3, | 10-2, | 11-1, | 12-4, |
| 13-3, | 14-1, | 15-3, | 16-4, |
| 17-1, | 18-4, | 19-2, | 20-2, |
| 21-3, | 22-3, | 23-1, | 24-4, |
| 25-1, | 26-4, | 27-1. | |

**పన్నాల శ్రవణ్ కుమార్**
ఎకనామిక్స్ ఫ్యాకల్టీ,
9866709280
హైదరాబాద్

